స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి


సీట్ కవర్స్, రిమోట్ లాకింగ్, పవర్ విండోస్, హారన్స్, ఫిల్మ్ బాడీ కవర్స్
PIT STOP
ULTIMATE IN CAR ACCESSORIES
SONY Beside AC Subba Reddy Stadium
G.N.T.Road, Dargamitta, Nellore - 524 004.
Ph: 0861 - 6450789, 2301919, 94400 88255

# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 44 2-11-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

D.R. UTTHAMA HOTEL
Winner of EXCELLENCE AWARD 2004, 05 & 06

INDRALOK, A Banquet Hall
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# వాన చిత్తడిలో చితికిన బ్రతుకులు!

ఇంక చాలు, ఒద్దుబాబోయ్... అని వేడుకొంటున్నా విన్పించుకోకుండా నెల్లూరు జిల్లా మీద కుండలతో వాన క్రుమ్మరించాడు వరుణ దేవుడు. మూడు రోజులపాటు విడుదల లేకుండా వాన కురిపించాడు. ఒక నెలంతా పడే వర్షపాతాన్ని ఒకరోజులో ధారాపాతం చేశాడు. ఆ ధాటికి జిల్లా మొత్తం తల్లడిల్లి పోయింది. అతలాకుతలమై పోయింది. 16 నిండు ప్రాణాలు జలసమాధి అయ్యాయి. వేలాది ఎకరాలలో పంట నీట మునిగింది. లక్షలాది మంది నిరాశ్రయులైనారు. గ్రామాలకు గ్రామాలే జలదిగ్బంధనంలో చిక్కుకుని


జాతీయ రహదారి మీద కొత్తగా కట్టిన వంతెన అంచులు తాకుతూ పరవళ్ళు తొక్కుతున్న పెన్న.

అల్లాడాయి. చెరువులకు గండ్లు పడ్డాయి. వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పెన్నానదికి కూడా గట్లు ఒరుసుకునే స్థాయిలో వరద వచ్చింది. స్వర్ణముఖి నిండుగర్భిణి వలె కన్పించింది. కైవల్యా నీటి ఉధృతితో కేరింతలు కొట్టింది. కండలేరు పొంగి అటు ఇటు ఉన్న ఊళ్లను, రొయ్యల చెరువులను ముంచెత్తింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక్కరోజు వానకే నెల్లూరు జిల్లా జలవిలయం అంటే ఎట్లా ఉంటుందో చవి చూసింది:

తొరవ 4వ పేజీలో



నెల్లూరు బృందావనంలో
ఆదర్శ్ రెసిడెన్సీ
ఓ అందమైన A/c లాడ్జ్
- A/c, Non A/c రూమ్స్
- మినీ A/c కాన్ఫరెన్స్ రూమ్
- ఓపెన్ ఫంక్షన్ హాల్
- A/c, Non A/c డార్మెంటరి (కామన్‌బెడ్స్)

15/394, ఆదర్శ్ ప్లాజా, 1st Floor
తిక్కన టెలిఫోన్ భవన్ దగ్గర, బృందావనం,
నెల్లూరు. ఫోన్: 0861 -2302450, 3200641

ఆదర్శ్ రెసిడెన్సీ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు!
నగర నడిబొడ్డున
రైల్వే స్టేషన్, ఆత్మకూరు బస్టాండు,
మరియు వాణిజ్య కూడలికి
దగ్గరలో ఆధునిక వసతులతో
స్టార్ హోటళ్ళ సౌకర్యములతో
అతి తక్కువ ఛార్జీలతో

మాకు అత్యంత ఆప్తమిత్రులైన
Rtn. S. రాఘువేంద్ర షెట్టి,
S.సురేష్‌షెట్టి (బిట్టీ)
(ఆదర్శ్ ట్రేడ్స్, ఆదర్శ్ టిఫిన్స్, ఆదర్శ్ రబ్బర్స్)
రాజా ఆనంద రమేష్‌బాబు,
నందిమండలం నాగేశ్వరరావు
గార్ల సారథ్యంలో

ఆదర్శ్ రెసిడెన్సీ A/c లాడ్జ్ ప్రారంభమైన శుభ సందర్భాన అభినందన శుభాకాంక్షలతో...

N.V.మూర్తి K.రాజేష్ K.రమేష్
MR² REALTORS PVT., LTD.
187, Hamsa Geetha, 5th Main 4th Block, Jaya Nagar, Bangalore.


శ్రీ పులిమి వెంకట రమణారెడ్డి, B.Sc., B.Ed., - శ్రీమతి అజంత కుమారి
డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, నెల్లూరు డివిజన్

పులిమి వెంకటరమణారెడ్డిగారికి
పదవీ విరమణ శుభాకాంక్షలు

విద్యాబుద్ధులు నేర్పడమే ధ్యేయంగా, ఉపాధ్యాయ వృత్తే తన విద్యుక్త ధర్మంగా,
ఐదేగుడిగా, ఇంటికంటే పదిలంగా, పిల్లల అభివృద్ధికి క్రమశిక్షణ గల సైనికుడి వలె
ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చుకుని, ఉన్నతుడుగా జనంలో పేరు తెచ్చుకుని,
ఉద్యోగంలో 36 సంవత్సరాలు వడిదుడుకులు లేకుండా అందరి మన్ననలు పొంది
31.10.2007 తేది పదవీ విరమణ చేసిన సందర్భంలో మీరు
మీ కుటుంబంతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షిస్తూ,
దైవం మిమ్ములను చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నాము.

మీ
సోమవరపు సందీప్‌రెడ్డి B.E., - సుస్మిత B.E.,
వేణుంబాక శేషాద్రిరెడ్డి
కర్పూరపు శ్రావణ్‌కుమార్

**సుమిత్రకు ఆనందంతో ఒళ్లు తెలియడం లేదు. ఆస్తిలో సగభాగం విక్రమ్‌కు పోతుందన్న దిగులు వున్నా పూర్తిగా పోతుందనుకున్న ఆస్తిలో సగమైనా తన చేతి కొచ్చేస్తుందని మురిసి పోయింది. కావేరి వచ్చినప్పుడు ఎలా ప్రవర్తించాలో చర్చించుకున్నారిద్దరూ.**

"ఏమిటి మళ్లీ.... షోనా!" అల్లరిగా అన్నాడతను. "ఛ! అదికాదు" "మరి?" "అదే...మన... రమ..." "ఉఁ.... రమ?" కొట్టినట్టే అన్నాడతను. "అది కాదండీ! కాలేజికి పంపకపోతే మెతుకు ముట్టనని భీష్మించుక్కూర్చుంది. తిండి, తిప్పలూ లేకుండా ఎన్నాళ్లు వుండగలదు చెప్పండి!" అతని చెంపని సున్నితంగా నొక్కుతూ అన్నది సుమిత్ర. "నాకు తెలియకుండా కాఫీ, టిఫిన్లు దగ్గర నుంచీ అన్నీ నువ్వు అమరుస్తున్నావని నాకు తెలుసు. ఇంక దాని మాట ఎత్తకు!" అంటూ మరోవైపు తిరిగి పడుకుని కళ్లు మూసుకున్నాడతను. మరి నోరెత్తలేదామె. రాత్రి డిన్నర్ అయిపోయాక తన గదిలో పడుకుని ఏదో పుస్తకం చదువుకుంటుంది కావేరి. "సారీ! నిద్ర పోతున్నావా కావేరీ!..." అంటూ వచ్చింది కవిత. "లేదక్కా! రా!" లేచి కూర్చుని నవ్వుతూ అంది కావేరి. కవిత ఆమె ఎదురుగా వున్న సోఫాలో కూర్చుంది. "ఏమిటక్కా?... కల్పన ఫోనేమైనా చేసిందా!" "ఉఁహూఁ!... ఓ విషయం గురించి మాట్లాడదామని వచ్చాను!" "అదేమిటో నాకు తెలుసు. ఆ విక్రమ్ గురించేగా!" నవ్వింది కావేరి. "అవును అతనొచ్చి నిన్ను అల్లరి పెట్టినా నువ్వెందుకు చర్య తీసుకోలేదో నాకర్థం కావడం లేదు" గంభీరంగా అంది కవిత. కావేరి మాట్లాడలేదు. "ఇంకా అతని మీద నీకు ప్రేమ వుందా!" మళ్లీ కవితే అంది. " ఛ! అతని మీద నాకు ప్రేమేమిటి! నేనెప్పుడూ అతన్ని ప్రేమించలేదు!" కంపరంగా అంది కావేరి. "కానీ పెళ్లి చేసుకున్నావ్!" "నేను చేసుకోలేదు. మా పిన్నీ వాళ్లు బలవంతంగా చేశారు! అయినా ఇవన్నీ నీకు తెలుసుగా ఇవాళ మళ్లీ కొత్తగా అడుగుతున్నావేమిటి!" ఆశ్చర్యంగా అంది కావేరి. "అసలు నువ్వు నాకర్థం కావడం లేదు కావేరి! నీకు మీ బావంటే ఇష్టం. మన దేశమంటే ఇష్టం! అయినా అన్నీ వదులుకొని ఇష్టం లేని పెళ్లి చేసుకొని ఇక్కడికొచ్చావ్! నరకమంతా అనుభవించి, రవంత అదృష్టం వుండి ఇక్కడికి చేరావ్! ఇవన్నీ లేకుండా ఆనాడే నాకీ పెళ్లి ఇష్టం లేదు! నేను బావని తప్ప ఎవర్నీ చేసుకోను! అని ఎందుకు చెప్పలేదు!... అలా చెప్తే మొదట్లో తిట్టినా తర్వాత సర్దుకు పోయే వారుగా!" "అలా చెప్తే... నాకీ పెళ్లి జరిగేదేకాదు. కానీ మా బావ ఇంత బూడిదై పోయేవాడు!" దుఃఖం వచ్చింది కావేరికి. "ఏమిటి!" తుళ్లిపడింది కవిత. "అవునక్కా! వాళ్లు చెప్పింది వినకపోయినా, చెయ్యకపోయినా, నాజీవితం నాశనం చెయ్యడానికి పదిమంది గూండాలని అరేంజ్ చేశాడు మా అన్నయ్య. బావ మాటెత్తితే బావనే చంపేస్తానంది మా పిన్ని. ఈ విషయాలు ఎవరికి చెప్పినా, పిచ్చిదానిని చేసి మెంటల్ హాస్పిటల్‌లో చేరుస్తానని బెదిరించాడు బాబాయి! నా గురించి నేను బాధపడలేదక్కా! నా మూలంగా మా బావకే అపకారం జరుగుతుందో అని హడలిపోయాను. అందుకే వాళ్లు చెప్పిందానికల్లా గంగిరెద్దులా తలూపాను. మా బావకి ఎలాంటి అపకారం జరగనివ్వనని వాళ్లు ప్రమాణం చేశాకే నేనీపెళ్లికి ఒప్పుకున్నాను!" బావురుమంది కావేరి. కవిత తెల్లబోయింది. కేవలం డబ్బుకోసమే కావేరిని దూరంగా పంపేశారని అనుకుంటుందే గానీ ఈ పెళ్లి వెనుక ఇంత కథ వుందని ఆమెకి తెలియదు. "ఈ విషయాన్ని నాకెందుకు చెప్పలేదు!" అంది ఆమె పక్కనే కూర్చుని తల నిమురుతూ. "కొంత వరకూ చెప్పాను. కానీ అంతకు మించి చెప్పలేక పోయాను ఇప్పుడు చెప్తున్నానక్కా! నాకు చిన్నప్పట్నించీ మా బావంటే ప్రాణం. తనకీ అంతే! పసి వయసులో కూడా బావే నాభర్త అనుకునేదాన్ని. అమ్మావాళ్లు కూడా నవ్వుకునే వారు! నా బలహీనతల్ని వాళ్లు పావుల్లా వాడుకుని, నా బావని నాకు దూరం చేశారు మా బాబాయి వాళ్లు!...." కళ్లు తుడుచు కుంటూ అంది కావేరి. "నీకు ఆ విక్రమ్ అంటే ఎప్పుడూ ఇష్టం లేదా!" "లేదు! అతన్ని చూస్తేనే నాకు కంపరం! అతని నిజస్వరూపం చూశాక అతనో రాక్షసుల్లా కనిపించాడు. ఆ ఇంట్లో వుండేకన్నా చచ్చిపోవడం మంచిదని ఆ ప్రయత్నాలు చేసి ఫెయిలైపోయాను!..." "మరి ఇంత జరిగాక ఇండియాకు ఎందు కెళ్లనంటున్నావ్!" "నేను మళ్లీ మా బావ మొహం చూడలేను. ముఖ్యంగా మాపిన్నీ, బాబాయిల్లాంటి రాక్షసులున్న ఇంట్లో వుండలేను!... కానీ ఈ విషయం గురించి త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటాను! అవునూ... ఇప్పుడెందుకడుగుతున్నావివన్నీ?" అనుమానంగా అంది కావేరి. "ఏం లేదు కావేరి! ఆ విక్రమ్ గాడు తనతోపాటు తీసుకెళ్తానని శపథం చేసాట్ట! జూలీ ఇందాక ఫోన్‌చేసి చెప్పింది!" "ఏడిశాడు!" నవ్వింది కావేరి. "గుడ్! నువ్వు నిజంగా మారిపోయావ్! ఇలాగే వుండు! మునుపటి అమాయకత్వం, మొహమాటం ఇంక ధాయలక్కూడా రాకూడదు!" "అది నేను మెళ్లో మంగళసూత్రాలు తీసి విసిరి పారెయ్యడంతోనే నీకు తెలిసుండాలే!" "అఫ్‌కోర్స్!.... ఇండియాలో అతి సంప్రదాయ కుటుంబంలో పుట్టి పెరిగావుకదా... ఇంకా మొగుడు, గిగుడు అని ఏమైనా ఆలోచనలున్నాయేమోనని కంగారు పడ్డాను!" "ఛ! వాడు నాకు మొగుడేంటి ఓ పశువు! వాడి పేరు చేప్తేనే నాకసహ్యం!" కంపరంగా అంది కావేరి. "అయితే ఇంకా నువ్వు మీ బావని ప్రేమిస్తున్నావా?" "ఇంకా ఏమిటి... నావూపిరి వున్నంతకాలం ప్రేమిస్తూనే వుంటాను. నాశరీరంలో ప్రతి రక్తపు బిందువు బావ పేరునే స్మరిస్తుంది! బావని తల్చుకుంటూనే తుది శ్వాస తీస్తాను!" ఒకలాంటి వుద్వేగంతో అంది కావేరి. ఆమెలోని ఆరాధనకి, ఆవేశానికి విస్తుపోయింది కవిత. "అయితే వెంటనే వెళ్లి అతన్ని మళ్లీ పెళ్లి చేసేసుకో!" అంది ధృఢ స్వరంతో తుళ్లి పడింది కావేరి. ఆవేశమంతా రక్కున దిగి పోయింది. "అది సాధ్యమాక్కా!" అంది లోగొంతుతో. "ఏం! విక్రమ్ అడ్డుతగుల్తా డని భయమా?" "ఛ! అతన్నాకడ్డేమిటీ మొదటి పెళ్లాం వుండగానే మైనర్నయిన నన్ను పెళ్లి చేసుకున్నాడు! ఏ అధికారంతో అడ్డొస్తాడు! అసలు అతను నాకు భర్తే కాదు. అమాయకురాలైన ఓ పసిపిల్లని దారుణంగా రేప్ చేసిన పెద్ద విలన్!" ఆవేశంతో కావేరి గొంతు ఒణికింది. "మరి శశిని చేసుకోవడానికి నీకభ్యంతరం ఏమిటి! నీ శీలం పోయిందనుకుంటాడనా!" "కాదు! బావ ఎప్పుడూ మనసుని, ప్రేమని చూస్తాడే తప్ప... మిగతా వాటిని చూడడు. అతనికి ఆస్తి పాస్తులు లేక పోవచ్చు. ఆత్మీయులు లేకపోవచ్చు. స్వచ్ఛమైన మనసుంది! పవిత్రమైన ప్రేమ వుంది! అతను నన్ను ప్రాణాధికంగా ప్రేమించాడు. ఇప్పుడూ ప్రేమిస్తున్నాడనే నా నమ్మకం. నాలాగే జీవితాంతం ప్రేమిస్తూనే వుంటాడు. కానీ నేనే అతణ్ని మోసం చేశాను. ఈ అమెరికా సంబంధం నాకిష్టమని చెప్పాను. విక్రమ్‌ని ఆరాధిస్తున్నట్లు, ఈ పెళ్లి కుదరడం వల్ల ఆనందంలో తేలిపోతున్నట్లు నటించాను. దాంతో తనకి మనసు విరిగి పోయివుంటుంది. ఇంతచేసి నేనిప్పుడెళ్లి బావా ఐ లవ్ యూ అంటే ఎంత హాస్యాస్పదంగా వుంటుంది! అసలలా అడగ్గలనా? కానీ... ఇదంతా తన కోసమే చేశానని అతనికి తెలియదు. అదే నా దురదృష్టం!" కావేరి కళ్లు నిండి తటాకాల్లా అయ్యాయి. కవిత చలించి పోయింది. కావేరి మనసును అర్థం చేసుకోగలిగింది. ఆమెకి జనార్దన్ దంపతుల మీదా, విక్రమ్ మీదా పిచ్చికోపం వచ్చింది. "కావేరీ! నువ్వింకా మారాలి! మీ బాబాయి వాళ్ల అంతు చూడాలి. ఆ విక్రమ్‌ని కటకటాల వెనక్కి తోయించాలి! రేపే వాణ్ని పోలీసులకి పట్టిద్దాం!" అంది ఆవేశంగా. "ఒద్దు... ఒద్దక్కా!" కంగారుగా అంది కావేరి. "అదిగో! మళ్లీ వాడంటే.." "వాడంటే కాదు. వాడి పిల్లలంటే!... నిజం చెప్పు! ఆ రోజు ఆ పిల్లలు అంత సాహసం చెయ్యకపోతే ఇవాళ నేనింత నిశ్చితంగా వుండేదాన్నా! పాపం! వాళ్లు దాచుకున్న డాలర్సే లేకపోతే ఎక్కణ్నించైనా దొంగిలించో నాకిచ్చారు. అంతేనా!... వాళ్లమ్మ అతి భద్రంగా దాచిన నీ విజిటింగ్ కార్డు సంపాదించి ఇచ్చారు. తెలివిగా వాళ్ల అంకుల్ కార్‌లో నన్ను సాగనంపారు. తర్వాత ఏం జరిగిందో తెలియదు. కానీ నేను మీ దగ్గరికి క్షేమంగా చేరుకున్నాను! నిజం చెప్పక్కా! వాళ్ల సహాయం లేకపోతే నేనా నరకంలోంచి బైట పడేదాన్నా!" పసిపిల్లలా అంది కావేరి. "నిజమే! ఆ కార్డు లేకపోయినా, చేతిలో డబ్బులు లేకపోయినా తిరిగి తిరిగి నువ్వు మళ్లీ ఆ కొంపకే చేరేదానివి. నిజంగా వాళ్లు గొప్ప సాహసమే చేశారు!" ఏదో ఆలోచిస్తూ అంది కవిత. "అందుకే అక్కా ఆ పశువుని క్షమించింది. పాపం! తన కన్న తండ్రి కాకపోయినా ఆ బుష్‌కి విక్రమ్ అంటే ఎంత ప్రేమో తెలుసా!... తననేం చెయ్యొద్దని ఏడుస్తూ చెప్పాడు!" అంటూ మరోసారి పిల్లల ప్రవర్తన, మంచి మనసుల గురించి చెప్పింది కావేరి. "సరేలే! రేపు మాట్లాడదాం. పడుకో!" అంది కవిత లేస్తూ "అక్కా" మెల్లగా అంది కావేరి. "ఏమిటి కావేరి!" "నాకోసారి ఆ పసి వాళ్లని చూడాలనివుంది!" "వ్వాట్! అక్కడికెళ్తానంటావా!" హడలిపోయింది కవిత. "ఉఁహూఁ ఓ సారి వాళ్లతో మాట్లాడాలని వుంది. నాకోసం అంత తపించిన పసివాళ్లకి కనీసం కృతజ్ఞతలైనా చెప్పుకోవడం నా కనీస ధర్మం కాదూ!" బేలగా అంది కావేరి. కవిత నవ్వింది. "ఇదిగో కథలు చెప్పకు! ఈ ధర్మం నీకిన్నాళ్ల తర్వాత గుర్తొచ్చిందా!" ఏం కాదు. ఆరోగ్ కనిపించే సరికి, పిల్లలూ, వాళ్లు చేసిన సహాయమూ గుర్తొచ్చాయి. వాళ్లతో మాట్లాడాలని తహతహ లాడుతున్నావ్ అవునా!" అంది దగ్గరగా వస్తూ. "అవునక్కా నిజంగా వాళ్లు నా పాలిట దేవతలు!" "కానీ.... వాళ్ల వాళ్లుండగా ఎలా మాట్లాడతావ్!" "రేపు మధ్యాహ్నం మేరీ ఇంట్లో వుండదు. అతగాడు బైటపడి తిరుగుతున్నాడన్నావుగా.. పిల్లలకి హాలిడేస్. అందుకే ముందుగా నువ్వు ఫోన్‌చేసి మాట్లాడు. పెద్దలు ఎవరూ లేరంటే నేను మాట్లాడుతాను!" అంది కావేరి ఉత్సాహంగా. "అలాగే!" అంటూ వెళ్లి పోయింది కవిత. ఆ రాత్రంతా కంటి మీద రెప్ప పడలేదు కావేరికి. జరిగినవన్నీ సినిమా రీళ్లలా కళ్లముందు కదలాడుతున్నాయి. భయానక దృశ్యాలు అప్పుడే జరిగినట్టు ఒణికిపోయింది. శశాంక్ ఆలోచనలు ఆమెని సుందర లోకాల్లో విహరించేలా చేశాయి. అతి భారంగా తెల్లారింది. "ఏమిటి రాత్రంతా నిద్ర పోకుండా మీ బావని గురించే ఆలోచిస్తూ పడుకున్నావా! కళ్లు అంత ఎర్రగా వున్నాయి!" అంటూ కావేరి చెవిలో గుసగుసగా అంది కవిత. చిత్రంగా కావేరి చెంపలు ఎర్రబడ్డాయి. "ఛ! అదేం కాదు. స్వీటీ, బుష్‌లతో మాట్లాడబోతున్నానన్న ఆనందంతో నిద్ర పట్టలేదు!" అంది హాయిగా నవ్వేస్తూ. "ఓ! వాళ్లకి ఫోన్ చెయ్యాలి కదూ!" అంది కవిత వాచ్ చూసుకుంటూ. "పదింటికి చేద్దాం!" "ఓ! కే! టిఫిన్ రెడీగా వుంది తొందరగా బ్రష్ చేసుకొని రా!" అంది కవిత కిచ్చన్‌కేసి నడుస్తూ. పదింటికి పనులన్నీ ముగించుకొని ఫోన్ దగ్గరికొచ్చారిద్దరూ. "నెంబర్ చెప్పు!" అంది కవిత. కావేరి నెంబర్ చెప్పింది. ఆమెకి లాండ్ నెంబర్ బానే గుర్తుంది. "ఒక వేళ ఆ మేరీనో, మరొకళ్లో ఫోన్ తీస్తే?" అంది కవిత. "రాంగ్ నెంబర్ అని పెట్టెయ్యి! అన్నట్టు వాళ్లెవరికీ తెలుగు రాదు! "అయ్ నో!...ఓ! కే!.."

## రావినూతల సువర్ణా కన్నన్

అంటూ కావేరి చెప్పిన నెంబర్ డయల్ చేసింది కవిత. "హలో!" ఓ చిన్నారి గొంతు స్వీటీగా వినిపించిందవతల్నించి. "హలో!... డాక్టర్ విక్రమ్‌గారున్నారా!" మృదువుగా అడిగింది కవిత. "లేరండీ! మీరెవరు! అందవతలిస్వరం. "నేను నీకు తెలియదమ్మా... నాకు డాక్టర్ గారు కావాలి!" "డాడ్ లేడండీ!... మామ్‌తో పోట్లాడి డెట్రాయిట్ వెళ్లి పోయాడు!... ఇప్పుడు మామ్ కూడా లేదు. నైట్‌కి ఫోన్ చెయ్యండి!" ఈ సారి చెప్పింది బుష్. "ఆఁ హాఁ మీతోనే మాట్లాడాలి... నువ్వు బుష్‌వి కదూ!" కుతూహలంగా అంది కవిత. "అవునాంటీ! నా పేరు మీకెలా తెలుసు!" విస్మయంగా అన్నాడు బుష్. కవిత నవ్వింది. "నాకు స్వీటీ పేరు కూఢా తెలుసు! మీరిద్దరూ చాలా మంచి పిల్లలని కూడా తెలుసు!" అంది నవ్వుతూనే. పొంగిపోయారు పిల్లలు. "అవును! మా కావీ కూడా ఇలాగే అనేది! అన్నట్టు మాకావీ మీకు తెలియదు కదూ! పాపం చాలా మంచిది. మా మామ్, డాడ్ కలిసి ఆమెని బోల్డు కష్టాలు పెట్టారు. అందుకే ఎక్కడకో వెళ్లి పోయింది! నిజం ఆంటీ! మామ్, డాడ్ చాలా చెడ్డ వాళ్లు. అయినా వాళ్లంటే మాకు చాలా ఇష్టం!... అన్నట్టు మీరెక్కణ్నించి మాట్లాడుతున్నారు!" అన్నారు ఇద్దరూ కలిసి విషయాలు చెప్తూ. "డెట్రాయిట్‌నించి!" "ఏంటీ! డెట్రాయిట్ నించా? మాగ్రానీ వాళ్లంతా అక్కడే వున్నారు. మాడేడ్ కూడా అక్కడికే వెళ్లాడు. ఇంతదాకా రాలేదు మీకేమైనా కనిపించారా ఆంటీ!" ఆతృతగా అడిగాడు బుష్.

"మీ డేడ్ ఇక్కడికే వచ్చారా!" తడబడుతూ అంది కవిత. "అవునాంటీ! మా మామ్‌తో పోట్లాడి వెళ్లిపోయాడు మాకావీ అక్కడే వుందట! తనతో కలిసి ఇండియా వెళ్లి పోతానన్నాడు. ప్లీజ్ ఆంటీ! మా డేడ్ లేకుండా మేం వుండలేం. అందుకే ఆయన్ని ఇండియా వెళ్లొద్దని చెప్పండి!" దాదాపు ఏడుస్తూ అన్నాడు బుష్. "కనిపిస్తే అలాగే చెప్తాను. అవునూ... మీ కావీ అంటే మీకంత ఇష్టమా!" "చాలా ఇష్టం ఆంటీ! తను నిజంగా చాలా మంచిది. మా అంకుల్ వాళ్లెంత హింసించినా పాపం! ఏడ్చిందే తప్ప ఏం చెయ్యలేదు. మా అంకుల్ ఇంకా చెడ్డవాడాంటీ! కావిని చూసి దగ్గర్నించీ పిచ్చి పిచ్చిగా మాట్లాడేవాడు మా మామ్ కూడా అతని తరపునే మాట్లాడేది. అన్నట్టు మీకో రహస్యం తెలుసా ఆంటీ!" గొంతు తగ్గించి అన్నాడు బుష్.

(సశేషం)

**జరిగిన కథ**

**కావేరి ట్యూషన్‌కు వచ్చే ఇంటి ముందు కాపేసిన విక్రమ్ ఆమెతో మాట్లాడను ప్రయత్నించి విఫలమవుతాడు. దీంతో ఇండియాకు ఫోన్ చేసి జనార్దన్‌తో విషయం చెబుతాడు. కావేరి ఆచూకీ తెలియడంతో జనార్దన్ ముఖం విప్పారుతుంది. ఇక చదవండి....**

# రెవిన్యూ కార్యదర్శి బిర్రు!

తోటపల్లి గూడూరు మండలంలో కార్యదర్శిగా పనిచేస్తూ బదలీ అయిన తర్వాత కూడా ఇప్పటి వరకు బాధ్యతలు వేరే వారికి అప్పగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరు మండలంలో చర్చనీయాంశమైంది. మండపం, ఈదూరు, కోడూరు గ్రామాల రెవిన్యూ కార్యదర్శిగా పి.శివశంకర్ విధులు నిర్వర్తిస్తుండే వాడు. అతన్ని

## బదలీ అయినా అప్పగించని రికార్డులు

సంవత్సరం కిందట బదలీ చేశారు అధికారులు. ఈ ప్రాంతం నుండి బదలీ జరిగినా ఇంత వరకూ బాధ్యతలు తన స్థానంలో వచ్చిన వారికి అప్పగించకుండా వున్నాడు. ఛార్జి అప్పగించకపోవడంతో ఇన్‌ఛార్జిగా వచ్చిన వారు పలు బాధలు పడుతున్నారు. దీనిని సరిదిద్దాల్సిన తహశీల్దార్ గమ్ము నుండడంతో శివశంకర్ ఇష్టానుసారంగా

తొరవ 14వ పేజీలో



నెల్లూరు బృందావనంలోని ఆదర్శ్ రెసిడెన్సీ ఎసి లాడ్జిని ప్రారంభిస్తున్న రోటరీ పాస్ట్ గవర్నర్ డి.భరత్‌కుమార్‌రెడ్డి. చిత్రంలో లాడ్జి అధినేతలు రాఘవేంద్ర, సురేష్‌లున్నారు.

# బ్యాంకర్లతో ఇబ్బందులు!

ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను ఏమని ప్రారంభించారోగాని ఆనాటి నుంచి లబ్ధిదారులకు అన్నీ అవాంతరాలే ఎదురవుతున్నాయి. పక్కా గృహాల నిర్మాణానికి సంబంధించి ఈ పథకాన్ని ఎంత సరళీకృతం చేసినా పేదలకు పాట్లు తప్పడం లేదు. సొంత మొత్తాలతో బేస్‌మెంట్ నిర్మించుకొన్న లబ్ధిదారులకు కట్టుబడి కోసం సిమెంటు

## ఇందిరమ్మకు ఎన్ని కష్టాలు!

ఐదు బస్తాలు, రెండువేల రూపాయలను అధికారులు అందజేశారు. లబ్ధిదారులు రెండువేల రూపాయలను పొందేందుకు బ్యాంక్‌లో ఖాతా తెరవాలని నిబంధన వుంది. ఖాతాలో జమయ్యే సొమ్మును లబ్ధిదారులు నేరుగా డ్రా చేసుకోవచ్చు. అయితే చిక్కంతా అక్కడే వచ్చింది. కొత్తగా అకౌంట్లు ఓపెన్ చేయడంలో లబ్ధిదా

తొరవ 14వ పేజీలో

# అసాంఘిక కార్యక్రమాల అడ్డాగా బుచ్చి!

బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నది. నీలి చిత్రాలు, పైరసీ చిత్రాలకు కేంద్రంగా వున్న బుచ్చి మండలంలో ఇటీవల పేకాటలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలోనూ పేకాట స్థావరాలు ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇటీవల జొన్నవాడలో పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో బుచ్చి పోలీసులు దాడి చేయగా పేకాటరాయుళ్లు పదహారు మంది దొరికారు. వీరి వద్ద నుంచి పెద్దమొత్తంలో పందెం కాసిన

## పోలీసుల ప్రేక్షక పాత్ర

నగదును, వారి వాహనాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు చెప్పిన వివరాలు విని పోలీసులు నోరెళ్లబెట్టారు. పెన్నా నదికి దగ్గరలో నెల్లూరు అధికార పార్టీకి చెందిన ఒక కార్పొరేటర్ పేకాట కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడని చెప్పారు. ప్రతి నిత్యం నెల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచే కాక చిత్తూరు, ప్రకాశం జిల్లాల నుంచి పేకాటరాయుళ్లు ఇక్కడకు వచ్చి పేకాటలో మునిగి తేలుతుంటారు. లక్షలాది రూపాయలు పందెంగా పెట్టి ఆడే ఈ పేకాట స్థావరానికి బడాబాబులు, రాజకీయ నాయకులు వచ్చి వెళ్తుంటారని సమాచారం.

తొరవ 14వ పేజీలో



సౌత్‌మోపూరువాసి వెలికంటి వెంకటరత్నం కుమారుడు వినోద్‌కుమార్ బిటెక్; పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ తోటపల్లి నారాయణ కుమార్తె శ్రీలత బిటెక్‌ల వివాహం అక్టోబర్ 21తేది నెల్లూరు వాయుగుండ్ల బ్రహ్మయ్య కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది.





విద్య వ్యాపారీకరణను నిరసిస్తూ నెల్లూరు గాంధీబొమ్మ వద్ద ధర్నా నిర్వహిస్తున్న స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సభ్యులు.

# టవర్ల నిర్మాణంలో నిబంధనలు బేఖాతరు

ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు వివిధ సెల్‌ఫోన్ కంపెనీలు జిల్లాలోని పలు ప్రాంతాలలో సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ టవర్ల ద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లోని వారందరికీ సెల్‌ఫోన్ సేవలు విస్తృతమవుతున్నాయి. అయితే జిల్లాలో ఈ సెల్ టవర్ల ఏర్పాటుల్లోనూ నిబంధనలు తోసిరాజని రాజకీయ వత్తిళ్లు ఎదురౌతున్నాయి. ఏ సెల్‌ఫోన్ కంపెనీ అయినా టవర్ పెట్టేటప్పుడు సంబంధిత గ్రామ పంచాయితీ అను

## చోద్యం చూస్తున్న అధికార గణం

మతి తప్పనిసరిగా తీసుకోవాలి. గ్రామస్తులు, గ్రామ పంచాయితీ ఆమోదంతో టవర్లను ఏర్పాటుచేయవచ్చు. ఈ టవర్లను ఏర్పాటు చేయడంలో నిబంధనలు పాటించకుండా కొంత మంది మండల, గ్రామ స్థాయి నాయకులు దళారులు రంగప్రవేశం చేసి తమకు పరిచయం వున్న వ్యక్తులు, కంపెనీలు టవర్లను ఇష్టానుసారంగా ఏర్పాటు చేయిస్తున్నారు. సెల్‌ఫోన్ టవర్ల ఏర్పాట్లలోనూ నిబంధనలు గాలికి వదిలేస్తే ఎట్లా?



పాండిచ్చేరి ఆంధ్ర మహాసభ విజయదశమి వేడుకలలో నృత్య ప్రదర్శన చేసిన నెల్లూరు కూచిపూడి నృత్యకళాకారిణి అనన్యను 'బాలనాట్యరత్న' బిరుదుతో సత్కరించిన ఆ సంస్థ నిర్వాహకులు ప్రొఫెసర్ నుంకర రంగారావు తదితరులు.

# మినుము రైతును ముంచిన వర్షం

రైతన్నలంటే ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం లేదు. వరికి గిట్టుబాటు ధర కల్పించడంలో ఎవరికి వారు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మరో వైపు వరుణుడు రైతులపట్ల చిన్నచూపు చూస్తున్నాడు. వాతావరణ పరిస్థితులు రైతన్నలతో దోబూచులాడుతున్నాయి. జిల్లాలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలు మెట్టప్రాంత రైతుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. ముఖ్యంగా మినుము పంట సాగుచేసే రైతులు నిన్నమొన్నటి వరకు వర్షం చినుకు జాడ కోసం అల్లాడిపోగా, ఇటీవల వున్నట్లుండి ఒక్కసారిగా వర్షాలు ఉగ్రరూపం దాల్చడంతో మినుము రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే జిల్లాలో

## మెట్ట ప్రాంత రైతుల లబో దిబో

మినుము సాగు వర్షం కారణంగా దెబ్బతిని పోయింది. రోజుల తరబడి కురుస్తున్న వర్షాల వల్ల మినుము రైతులు దిగులు పడిపోయారు. బహిరంగ మార్కెట్‌లో మినుముకు వున్న డిమాండ్‌ను చూసి పంటవేసిన మెట్టరైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. ఈ వర్షాలు

తొరవ 14వ పేజీలో

# రాణీ... పెళ్లికి రెడీ!



చేతిలో సినిమాలు లేకున్నా నిత్యం వార్తల్లో వుంటుంది బాలీవుడ్ హీరోయిన్ రాణీముఖర్జీ. ఆదిత్యచోప్రాతో రాణీముఖర్జీ ప్రేమాయణం మనకు తెలియంది కాదు. న్యూయార్క్‌లోని రాడిసన్ హోటల్‌లో తాము కొన్నాళ్లు కలిసివున్నట్లు వీరిద్దరూ ఒప్పుకున్నారు. అప్పుడే వీరి ప్రేమ ముదిరి పాకాన పడింది. ఇండియాకు వచ్చీ రాగానే ఆదిత్య తన భార్య పాయల్‌కు విడాకులిచ్చే ఏర్పాటు చేసుకొన్నాడు. రాణీ ఇంట్లో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా, ఆదిత్య ఇంట్లో వీరి ప్రేమకు అడ్డు చెప్పారు. అయినా వాళ్లని కాదని రాణీ కొంగు పట్టడానికి ఆదిత్య సిద్ధమయ్యాడు. వీళ్ల పెళ్లెప్పుడనే విషయం మీదే డిస్కషన్. ఆ శుభ గడియ రానే వచ్చింది. జోథ్‌పూర్‌లోని ఉమైద్ భవన్ వివాహ వేదిక. ఈ ప్రేమ పెళ్లికి వీరిద్దరికి అత్యంత సన్నిహితులే హాజరవుతారట. ఇంకేం వచ్చే ఏడాది వరకూ రోజూ ఈ వార్త ప్రపంచమంతా షికారు చేస్తుంది.

# నిఖితే వాగుడు కాయ!

హీరోయిన్ నిఖితను ఫిల్మ్‌నగర్‌లో వాగుడుకాయ అంటుంటారు. ఈ విషయమై నిఖిత వివరిస్తూ నాకు ఏదైనా విషయం తెలియలేదనుకోండి ఆరాతీసి సంగతేంటో తెలుసుకొనే వరకూ స్థిమితం వుండదు. దానికోసం తెగ ఆరాటపడతాను. తెలిసినవాళ్లని, ముఖ పరిచయం వున్నవాళ్లని అడుగుతాను. కొందరు ఓపిగ్గా చెబుతారు. కొందరు విసు



క్కొంటారు. తెలుగు పదాల అర్థాన్ని అడిగి తెలుసుకుంటుంటాను. అలా చేయడం నాకోసమే. అందరితోనూ ఏదోటి మాట్లాడుతుంటాను. దీంతో నన్ను వాగుడుకాయ అనడం మొదలెట్టారు. తెలియంది అడిగి తెలుసుకోవటం తప్పా? మీరే చెప్పండి? అంది నిఖిత.

# కరీనా... కారాలు... మిరియాలు!



ఈమధ్య కరీనాకపూర్ మీడియాపై అవకాశమొచ్చినప్పుడల్లా ఇంతెత్తున లేచి పడుతుంది. ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో పెట్టి చూడడం మీ పత్రికల వాళ్లకూ.... టీవీ వాళ్లకూ బాగా అలవాటు. చివరికి తలనొప్పి వచ్చి హాస్పిటల్‌కు వెళ్లినా.... మీకేదో అయ్యిందంట కదా...? అంటూ పెడార్థాలు తీస్తారు. ఏం మాకు తలనొప్పి కూడా రాకూడదా? మేం మనుషులం కాదా అంది. మా కుటుంబానికి ఈ రంగం గూర్చి బాగా తెలుసు కాబట్టి ఎన్ని పుకార్లు రేగినా నేనింకా ధైర్యంగా వుండగలుగుతున్నాను. లేదంటే నా పరిస్థితి ఏమై పోతుందంది.

# పెళ్లెందుకు?

పెళ్లిమాట ఎత్తగానే ఆడపిల్లల సిగ్గులన్నీ మొగ్గలేస్తాయి. కానీ ఇదే విషయాన్ని బాలీవుడ్‌లో బోల్డ్ హీరోయిన్ నేహాధూపియా దగ్గర ప్రస్తావిస్తే మాత్రం రివర్స్‌గా మాట్లాడుతుంది. పెళ్లా... నెవ్వర్, పుట్టడం... చావడం... పెళ్లి చేసుకోవడం... పిల్లల్ని కనడం... ఇదేనా లైఫంటే. ఇంత మొనాలిటీ వున్న



జీవితం నాకు అక్కర్లేదు. పెళ్లి చేసుకున్న వాళ్లందరూ సుఖవంతమైన జీవితాన్ని గడుపుతున్నారని మీరేమైనా గ్యారంటీ ఇవ్వగలరా? అంటూ లెక్చరిస్తుంది. మరి రిత్విక్ అనే క్రీడాకారుడితో ప్రేమలో పడ్డారంట కదా అని అడిగితే మాత్రం గప్‌చుప్ అయిపోయింది.

# పైటా పావడలో ముమైత్!

ఐటెంగర్ల్, క్యారక్టర్ నటి దాటి హీరోయిన్ అయిన ముమైత్ ఖాన్‌కు మరో చిత్రంలో ఛాన్స్ దొరికింది. ఈ చిత్రం పేరు మంగ తాయారు టిఫిన్ సెంటర్. ఈ చిత్రాన్ని లిఖిత్ ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తుంది. కబడ్డీ... కబడ్డీ ఫేం దర్శకుడు వెంకీ ఈ చిత్రానికి దర్శకుడు. మంచి భోజనం తింటే కలిగే సంతృప్తి ఈ సినిమా చూస్తే కలుగుతుందని దర్శకుడు భరోసా ఇస్తున్నాడు. ఈ చిత్రంలో పైట, పావడలో ముమైత్‌ఖాన్ కనపడుతుంది. ప్రేక్షకులకు కావలసినంత కాలక్షేపం.





# నయనతో తలనొప్పి

చూడగానే ముద్దొచ్చే రూపం హీరోయిన్ నయనతారది. అందుకే ఆమె కాస్త రేటు పెంచినా నిర్మాతలు నయనతార డేట్ల కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. నయనతార కాల్షీట్లపై సంతకం చేయగానే సినిమా హిట్టయినంత సంబర పడిపోతే సరిపోదు. ఆమె పెట్టే షరతులకు నిర్మాతలు లబోదిబో మంటున్నారు. తన సినిమా షూటింగుల్లో ప్రెస్‌మీట్లు.... ఇంటర్వ్యూలూ జాన్తానై అంటోంది. సినిమా ప్రమోషన్లు, విజయయాత్రల్లో పాల్గొననంటుంది. వీటన్నింటికి ఒప్పుకొంటేనే సినిమాల్లో నటిస్తానంటుంది. ఈమెతోనే సినీ జీవులు అల్లాడి పోతుంటే మరో తార నయనతారకు మద్దతుగా బయలు దేరింది. ఆమే ముమైత్‌ఖాన్. ఈ డిమాండ్ ఐటెంగర్ల్ కూడా సినిమా ప్రచారానికి అంగీకరించట్లేదు.

# లక్ష్యం మార్చుకొన్న దియా



హైదరాబాదీ దియామిర్జా తన నటనా పరిధుల్ని విస్తరించుకోవాలని భావిస్తోంది. దీనిలో భాగంగానే ఆమె చూపు నాటక రంగం మీదకు మళ్లింది. ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు బారీజాన్‌తో థియేటర్ వర్క్‌షాప్‌ని పెట్టేందుకు ఆమె సిద్ధమవుతోంది. వర్క్‌షాప్ విషయమై దియా తనని సంప్రదించగానే ఓ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించాడు జాన్. దీంతో షబనా అజ్మీ ఇరానీ వంటి పేరు పొందిన తారల్ని సంప్రదించింది దియా. ఆమె ఐడియాని స్వాగతిస్తూనే, బిజీ కారణంగా ఆ గ్రూపులో చేరలేమన్నారట. నూతన నటులు జాకీ భగ్నానీ, అంకుర్ ఖన్నా, నటి నేహ ఈ ట్రూప్‌లో చేరుతామన్నారట. కొన్ని వర్క్‌షాప్స్‌కు కొంకణాసేన్ కూడా హాజరు కానున్నట్లు తెలిపింది. నటులు భిన్నమైన పాత్రల్ని పోషించేందుకు తగ్గ సామర్థ్యాల్ని మెరుగు పరచడం, కాన్ఫిడెన్స్‌తో డైలాగ్స్ చెప్పేలా చేయడం ఈ వర్క్‌షాప్స్ వెనుక వున్న ఉద్దేశం. సినిమాల నుంచి తీరిక దొరికినప్పుడల్లా నాటకాలు ఆడాలని కోరుకొంటోంది దియా.

మామిడి కాల్వలో...

# నలుగురి చావుకు బాధ్యత ఏ అధికారి తీసుకొంటాడు?

(4వ పేజీ తొరవ)

వారిలో 8మంది మృత్యువాత పడ్డారు. ప్రయాణీకులకు తోడు కోసం వెళ్లిన ఇద్దరు హోంగార్డులు మరణించడం మనసు కలిచివేసే విషాదం. కొందరు ప్రయాణీకులు మాత్రం బస్ కమ్ములు పట్టుకొని వేలాడుతూ, తెల్లవారి వెలుతురు వచ్చేవరకు, క్షణమొక యుగంగా గడిపారు. అప్పటికీ హెలికాప్టర్ కాని, పడవులు కాని రాక పోవడంతో, ప్రాణాలకు తెగించి, తాళ్ల సహాయంతో ఒకరొకరుగా ఒడ్డుకు చేరుకున్నారు.



బోగోలు మండలంలో నీట మునిగిన పంట పొలాలు ఏరియల్ సర్వే.

## వీరిచావుకు బాధ్యులెవరు?

29తేదీ ఉదయం నాయుడుపేట దగ్గర మామిడికాలువలో ఒక బస్సు కొట్టుక పోయి నలుగురు నీటి ప్రవాహంలో కలిసి పోయారు. నెల్లూరు నుంచి వెళ్లిన ఒకపెళ్లి బృందం సభ్యులు పొద్దునే ఆరుగంటలకు బస్‌లో తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు జరిగిందీ దుర్ఘటన. బస్ మామిడి కాలువ వద్దకు వచ్చేసరికి మామిడి కాలువ కల్వర్టు మీద నీళ్లు పారుతూ ఉండినాయి. అయితే ఆ ఉరవడిని, లోతును గ్రహించలేని డ్రైవర్, మూర్ఖంగా బస్ నడిపాడు. కల్వర్టు సగంలోకి వచ్చేసరికి బస్‌లోకి నీళ్లు వచ్చి, ఇంజన్ ఆగిపోయింది. పాతికమందికి పైగా అందులో చిక్కుకపోయారు. నీటివేగం చాలా ఎక్కువగా ఉండడంతో ఎవరూ క్రిందకు దిగలేక పోయారు. కొంతసేపటి తర్వాత కొంతమంది ధైర్యం చేసి, చుట్టుప్రక్కల వారి సహాయంతో నిదానంగా నడుచుకొని వచ్చేశారు. 8 మంది మాత్రం భయంతో అందులోనే ఉండి పోయారు. వారిని కాపాడడానికి ఒక్కరూ సాహసించలేకపోయారు. ఆదుకోవడానికి ఏ అధికారి అందుబాటులో లేరు. కొంతసేపటి తర్వాత అటవీ శాఖకు చెందిన పడవ ఒకటి, పులికాట్ సరస్సు నుంచి తెప్పించారు. ఆ పడవలో బాగా ఈత తెలిసిన మత్స్యకారులు ఆరుగురున్నారు. వారు బస్ దగ్గరకు వెళ్లి, ప్రయాణీకులకు సహాయం చేయబోయే లోపల, నీటి ఉధృతికి బస్ బోల్తాపడి పోయింది. బొమ్మ బస్‌వలె, ఒకటికి మూడుసార్లు పల్టీలు కొట్టింది. అందరూ చూస్తుండగానే, బస్‌మీద ప్రాణాలు పిడికిల్లో పెట్టుకొని సహాయం కోసం ఎదురు చూస్తుండిన నలుగురు ప్రయాణీకులు నీటి ప్రవాహంలో కొట్టుకపోయారు. తమను రక్షించమని వేడుకుంటూ, చేతులూపుతూ వారు నీళ్లలో కలిసి పోవడం చూడడం తప్ప, పడవలో ఉన్నవారు కాని, గట్టుమీద నిలబడిన వారు కానీ ఏమీ చేయలేక పోయారు. దాదాపు ఏడు గంటల పాటు వారక్కడ సహాయం కోసం విలపిస్తూ గడిపినా సకాలంలో చేయూత ఇవ్వలేక పోవడం అధికారుల వైఫల్యం క్రిందనే లెక్క. హెలికాప్టర్ వీలుకాక పోయినా, ఈత తెలిసిన వారి ద్వారా ఒడ్డున చెట్లకు తాళ్లకట్టి అయినా వారిని బయటపడ వేసి ఉండవచ్చు. ఈ నలుగురి చావుకు ఏ అధికారి బాధ్యత తీసుకొంటాడు? వారి ఉసురు ఎవరు పోసుకుంటారు?




నెల్లూరులో వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొనను వచ్చిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్.

ముఖ్యమంత్రి స్వంత జిల్లా అయి ఉండి కూడా, అధికార యంత్రాంగం ఒక రోజంతా వృధాగా కాలం గడిపి, అందరి ప్రాణాలు బలిపెట్టడం విచారకరం.

## ఆ దేశం నుంచి ఆయన - ఆకాశం మీదుగా ఆమె!

వరద బీభత్సం జిల్లాను చుట్టుముట్టేటప్పటికి, జిల్లాకు చెందిన మంత్రులిద్దరూ ఊళ్లో లేరు. ఆనం రామనారాయణరెడ్డి మారిషస్ దేశానికి విహార యాత్రకు వెళ్లారు. నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ బెంగుళూరు పెళ్లికి హాజరైనారు. ముందుగా అనుకొన్న ప్రకారం 30తేదీ ఉదయానికి రామనారాయణరెడ్డి హైదరాబాద్ చేరుకోవాలి. వానవార్తలు టివిలలో రాగానే, నెల్లూరులోనే ఉన్న ఆయన సోదరుడు వివేకానందరెడ్డి పత్రికల వారికి అందమైన అబద్ధం ఒకటి చెప్పారు. వరద ముంపు వినగానే మంత్రిగారు మారిషస్ పర్యటన అర్ధాంతరంగా ముగించుకుని నెల్లూరు వచ్చేస్తున్నారని ప్రచారం పెట్టారు. ప్రజల మీద ప్రేమతో విహారయాత్ర వదలుకున్నాడని జనాన్ని నమ్మించారన్నమాట. ఈలోగా నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి ఒఎన్‌జిసి నుంచి ఒక ప్రత్యేక హెలికాప్టర్ తెప్పించి, ఆనం కంటే ముందు రాజ్యలక్ష్మమ్మను నెల్లూరులో దింపారు. మద్రాసు మీదుగా వచ్చిన రామనారాయణ సూళ్లూరుపేటలో వరద బాధితులతో ఫోటోదిగితే, రాజ్యలక్ష్మమ్మ నాయుడుపేట దగ్గర మామిడి కాలువ మృతులకు సంతాపం తెలిపారు. పూనుస్పర్ధను విద్యలందే అని పెద్దలు చెప్పినట్లు, ప్రజల పలకరింపులో మంత్రులు పోటీపడడం మంచిదే కదా?

చందన, CMR జంట షోరూమ్స్‌లో
దీపావళి పండుగ పవర్ సేల్స్!
మరో రెండు వారాలు పొడిగింపు
50 50 50
ప్రతి రూ.250/- వస్త్రాలు,
రూ.1000/- బంగారు ఆభరణాల కొనుగోలుపై
గిఫ్ట్ కూపన్. ప్రతి శనివారం డ్రాలో విజేతలకు
10 బంగారు నెక్లెస్‌లు
10 బంగారు ఉంగరాలు
10 బంగారు చెవి కమ్మలు
చందన, CMR లో వస్త్ర, స్వర్ణాభరణాలను కొనుగోలు చేయండి.
లక్షల్లో బహుమతులు... ఆఫర్లు పొందండి.
పాత బంగారానికి కొత్త బంగారు ఆభరణాలు.
పాత బంగారానికి గ్రా॥ 40/- మార్కెట్ ధర కంటే అధికంగా పొందండి.
91.6 బంగారు ఆభరణాలపై మేకింగ్ ఛార్జి లేదు.
పండుగల సందర్భంగా అత్యంత తగ్గింపు ధరలు + బంగారు ఆభరణాల గిఫ్ట్‌లు
CMR EXCLUSIVE
ప్రత్యేక కౌంటర్లలో ఒకటి కొంటే ఒకటి ఉచితం
చందన బ్రదర్స్



అమెరికాలో కాలిడిన
ఓజిలి వరుణ్ - కీర్తిలకు శుభాశీస్సులు
మా ఆత్మీయులు శ్రీ ఓజిలి గోవిందరెడ్డి
(డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇరిగేషన్) బుచ్చిరెడ్డిపాళెం)
శ్రీమతి వసుధ గార్ల కుమారుడు మరియు కోడలు ఒకటిగా
తమ నూతన జీవితాన్ని ప్రారంభిస్తున్న శుభ సమయాన వారికి
మా హృదయ పూర్వక శుభాశీస్సులు.
చిరంజీవులు 'వరుణ్' ఉద్యోగ బాధ్యతల్లోనూ, 'కీర్తి' ఉన్నత విద్యాభ్యాసంలోనూ
మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా ఆశీర్వదిస్తూ...
"ఓజిలి వారి మిత్ర బృందం", నెల్లూరు.



వరద వెల్లువలో నెల్లూరు నగర పడమర వైపు ప్రాంతం ఏరియల్ వ్యూ

# నెల్లూరులో బ్రతుకే ఒక శాపం!

## లోతట్టు ప్రాంతాలు జలమయం

గతవారం రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల కారణంగా నగర శివారు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. భారీవర్షాలు వచ్చిన ప్రతిసారి నగర శివారు ప్రాంతాలు మునిగిపోవడం ప్రజలను అక్కడ నుంచి తరలించడం జరుగుతుంటుంది. దీనికి శాశ్వత పరిష్కారం కనుగొనాల్సిన బాధ్యత అధికారులపై వుంది.



సతీష్, నెల్లూరు

గడచిన పదిరోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా నెల్లూరు నగరం మురికి కూపంగా మారిపోయింది. నగర శివారులోని లోతట్టు ప్రాంతాలలో నీరుచేరి ప్రజలు బయటకు కాలు పెట్టలేని దుస్థితి ఏర్పడింది.

మున్సిపాల్టి నుంచి కార్పొరేషన్ స్థాయికి నెల్లూరు ఎదిగినా రోడ్లు, డ్రైనేజిల అభివృద్ధి మాత్రం జరగలేదు. దీంతో కొద్దిపాటి వర్షం వచ్చినా డ్రైనేజిలు పొంగి మురికినీరు రోడ్లపై ప్రవహిస్తుంటుంది. నగరంలోని గాంధీబొమ్మ, విఆర్‌సి సెంటర్, మద్రాసు బస్టాండ్ సెంటర్‌లలో వాటర్ ఫౌంటెన్స్ ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్ సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఇవి ప్రజలకు అత్యవసరం కాదు. వీటికి ఖర్చు చేసే నిధులు డ్రైనేజిల పటిష్టత కోసం ఖర్చుచేస్తే నగర ప్రజలకు ఎంతో వుపయోగకరంగా వుండేది.



నెల్లూరు విఆర్ కాలేజి సెంటర్ వద్ద కోసుకపోయిన రోడ్డు.

గతవారం రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలబడి పోయింది. జిల్లా ప్రభుత్వాసుపత్రి, ట్రెక్మిట్ట సెంటర్, ముత్తుకూరు బస్టాండ్ వద్ద వున్న అండర్ బ్రిడ్జి, విజయమహల్ గేటు బాక్స్ డ్రైవు బ్రిడ్జిల వద్ద భారీస్థాయిలో వర్షపు నీరు చేరి రాకపోకలు నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనాలు కూడా తిరగలేని పరిస్థితి ఏర్పడటంతో తూర్పు ప్రాంత ప్రజలు నగరంలోకి వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. వర్ష బాధలపై జనం అభిప్రాయాలు దిగువనిస్తున్నాం

## రోడ్లన్నీ జలమయం!

ప్రస్తుతం కురిసిన భారీవర్షం కారణంగా నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంటు రోడ్లు పల్లంగా వుండడం, డ్రైనేజీ కాల్వలు ఎత్తులో వుండడం కారణంగా నీరు పోయేందుకు అవకాశం లేదు. దీంతో వర్షపు నీరంతా రోడ్లపైనే నిలుస్తుంది. డ్రైనేజిలను నిర్మాణం పటిష్టపరిస్తే గాని ఈ సమస్య పరిష్కారం కాదు.



బ్రహ్మయ్య, నెల్లూరు.

## నగర అభివృద్ధిపై నిర్లక్ష్యం



నెల్లూరు నగరాభివృద్ధి గురించి ఇటు కార్పొరేషన్ అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నగరంలో లక్షల రూపాయలు ఖర్చుచేసి నిర్మించిన సిమెంటు రోడ్లు నాణ్యతగా లేకపోవడంతో శిధిలావస్థకు చేరుకున్నాయి. నగరంలోని ఏ వీధిలోకి వెళ్లాలన్నా మోకాటిలోతు నీరు, చెత్తాచెదారంతో నిండి వుంటున్నాయి. వర్షం వస్తే బయటకు రావాలంటే, ఇబ్బందిగా వుంది.

ఎం.శ్రీనివాసులు, నెల్లూరు

## డ్రైనేజి వ్యవస్థ మెరుగుపర్చండి!



నగరంలోని అన్ని డ్రైనేజిలను పటిష్టం చేసేందుకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, పాలకవర్గం చర్యలు తీసుకోవాలి. చినుకు పడితే రోడ్లపై నడవాలంటేనే ఇబ్బంది కరంగా వుంటుంది. మురికినీరుతోపాటు ఎక్కడ చెత్త అక్కడ పేరుకు పోవడం వల్ల దుర్గంధ భరితంగా వుంది. నగరాభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్న ప్రజా ప్రతినిధులు ఒక్కసారి నెల్లూరు రోడ్లపై తిరిగితే బాగుంటుంది.

సాజిద్‌బాష, నెల్లూరు



నెల్లూరు ఖుద్దూస్‌నగర్‌లో సామాన్యుడి గుడిసెలోకి వెళ్లిన వర్షపు నీరు.



నెల్లూరు ఎసి సెంటర్‌లో ద్విచక్రవాహనదారుల పాట్లు.


మహారాజశ్రీ కాకినాడ
Ist Addl. Jr. సివిల్ జడ్జివారి కోర్టులో
E.P.381/06 :: O.S.1228/02

Between
[illegible] ... DHR
VS
[illegible] ... JDR

To,
[illegible] S/o [illegible] 53,
[illegible] గ్రేడ్-II, [illegible]
P.S.I.Office, O.H.Office, S.C.Railway, నెల్లూరు.

పై నంబరు దావా E.P. [illegible] JDR [illegible] 19.11.07 [illegible] 10-30 [illegible] కోర్టులో [illegible]

[illegible]
[illegible], కాకినాడ-1

# విద్యావనంలో విరిసిన మల్లె, పులిమి వెంకట రమణారెడ్డి!

సమాజంలో గౌరవప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. జాతి నిర్మాణానికి, దేశ ప్రగతికి దిశానిర్దేశం చేయడంతో పాటు భావిభారత పౌరులను దేశానికి అందించే వారు ఉపాధ్యాయులు. అలాంటి పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి తన ప్రతిభా పాటవాలతో ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకోవడంతో పాటు ఉప విద్యాశాఖాధికారిగా పనిచేసి పలువురి మన్ననలు అందుకొన్నారు నెల్లూరీయుడు పులిమి వెంకట రమణారెడ్డి. పలువురు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, వారి భావి జీవితానికి బంగారు బాటలు వేసిన వ్యక్తి రమణారెడ్డి. పెద్ద వెంకమ్మ, పులిమి సుందర రామిరెడ్డిల కుమారుడైన రమణారెడ్డి పి.యు.సి.వరకు సంతపేట మోడల్ హైస్కూల్‌లో, డిగ్రీ విఆర్ కాలేజీలో చదివారు. అనంతరం బియిడిని నెల్లూరులోని బియిడి కాలేజీలో అభ్యసించారు. అది పూర్తయ్యాక దాచూరు జిల్లా పరిషత్ హైస్కూలులో మొదటిసారిగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టారు. సౌత్‌మోపూరు, నర్సాపురం, దర్గామిట్ట, గూడూరు జిల్లా పరిషత్ హైస్కూలులో ఉపాధ్యాయునిగా పనిచేసి విద్యార్థులపై తనదైన ముద్ర వేశారు. 1998



ఏప్రిల్‌లో జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు. ముత్తుకూరు, వెముడుగుంట హైస్కూల్స్‌లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేశారు. 2006 నెల్లూరు డివిజన్ జిల్లా ఉప విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఎక్కడ పనిచేసినా, ఏ స్థాయిలో పనిచేసినా నీతి నిజాయితీలతో, ముక్కుసూటిగా వ్యవహరించి మంచి ఉపాధ్యాయుడిగా, హెడ్‌మాస్టర్‌గా, డిప్యూటీ డిఇఓగా అధికార, అనధికారుల మన్ననలు పొందారు. 1999లో ముత్తుకూరులో హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్నప్పుడు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందుకొన్నారు. ఆయా పాఠశాలల్లో విద్యాభివృద్ధికి, స్కూలు అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాన్స్‌ఫర్ నిర్వహించడంలోనూ, ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌లోనూ సమర్థవంతంగా పనిచేయడం పి.వి.రమణారెడ్డి విధి నిర్వహణకు, అంకిత భావానికి నిదర్శనం. రమణారెడ్డి సతీమణి అజంత కుమారి. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. తన వద్ద చదువుకున్న విద్యార్థులనే కాకుండా తన బిడ్డలను కూడా వెంకటరమణారెడ్డి ప్రయోజకులను చేశారు. వీరంతా విద్యావంతులే. పదవీ విరమణ చేసిన రమణారెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆశిద్దాం.

## పదవీ విరమణ శుభాకాంక్షలు



**శ్రీ పులిమి వెంకట రమణారెడ్డి**, B.Sc., B.Ed., - **శ్రీమతి అజంత కుమారి**

డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, నెల్లూరు డివిజన్

"విద్య", జాతి ప్రగతికి, దేశప్రగతికి మొదటి మెట్టు. ఒక మంచి ఉపాధ్యాయుడు వేయి మంది పూజారులకన్నా గొప్ప వ్యక్తి. ఉపాధ్యాయునిగా, హెడ్మాస్టర్‌గా, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా మీ 36 ఏళ్ళ సర్వీసులో ఎందరో విద్యార్థులను జాతి రత్నాలుగా చేసిన మీ కృషి అనన్య సామాన్యం... అనుసరణీయం. మీ క్రమశిక్షణ, మీ పెంపకంతో మా ఉన్నతికి, అభివృద్ధికి బాటలు వేశారు.

మీ పదవీ విరమణ సందర్భంగా **హృదయ పూర్వక శుభాకాంక్షలు.**

మీ భావిజీవితం సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతో కొనసాగాలని భగవంతుని ప్రార్థిస్తూ... మీ

| కుమార్తె - అల్లుడు | కుమార్తె - అల్లుడు | కుమారుడు - కోడలు |
|---|---|---|
| **హరిత - యల్లంపల్లి సుధాకర్‌రెడ్డి** USA | **కవిత - చదివె శ్రీధర్‌రెడ్డి** USA Returned | **పులిమి రవికుమార్ - సునీత** (శేషు) USA |
| మనుమలు | మనుమరాలు - మనవడు | మనుమరాలు |
| **సాయికృష్ణ, శ్రీచరణ్** | **శ్రీపూజ శ్రీదత్త** | **మేఘన** |

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.